VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
గురువారం 16 మే 2024
సంపుటి.01 సంచిక.302

## కారులో మంటలు చెలరేగి దంపతుల మృతి



**ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులు మృతి చెందారు. కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టడంతో మంటలు చెలరేగాయి. అందులో ఉన్న వృద్ధ దంపతులు సూర్యనారాయణ, రుక్మిణి అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. బోనకల్ మండలం ముష్టికుంట్ల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గాయాలతో అపస్మారక స్థితిలో యువకులిద్దరినీ ఖమ్మంలోని ఆస్పత్రికి తరలి ంచారు. మృతి చెందిన వృద్ధ దంపతులు మామిళ్లగూడేనికి చెందినవారిగా గుర్తించారు.



2 లో

## రైతులపై ఇంత నిర్లక్ష్యమా

తడిసిన ధాన్యం కొనడంలో ఎందుకీ ఉదాసీనత

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్



## మాట ఇచ్చా.. మాఫీ చేయాల్సిందే



ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

2 లో

# ఓటు బ్యాంక్ రాజకీయాలకు నేను దూరం

**అధిక సంతానం ఉన్నవారంటే పేదలే**

**అది ఓ వర్గానికే అంటగట్టడం తగదు**

**ప్రధాని మోడీ స్పష్టీకరణ**



**వారణాసి:** తానెప్పుడూ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడలేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను. నా మాటలపై జరిగిన దుష్ప్రచారం చూసి షాక్ అయ్యానని అన్నారు. తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారం చేయడంపై ఆశ్చర్యపోయానన్నారు. చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని ఓ న్యూస్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఎక్కువమంది పిల్లలు గురించి మాట్లాడినప్పుడు అది ముస్లింల గురించి అని ఎవరు చెప్పారని అన్నారు. పేద కుటుంబాల్లోనూ ఇదే పరిస్థితి. కొన్ని కుటుంబాల్లో వారి సామాజిక పరిస్థితితో సంబంధం లేకుండా అధిక సంతానం ఉంది. అది ఏ వర్గం అని నేను ప్రస్తావించలేదు. చూసుకో గలిగినంతమంది సంతానాన్నే కనాలి కానీ..వారిని ప్రభుత్వం చూసుకునే పరిస్థితి ఉండకూడదని మాత్రమే చెప్పాను అంటూ మోదీ స్పష్టత ఇచ్చారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు మోదీ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. తన ప్రత్యర్థులు ముస్లిం వర్గంలో తన ప్రతిష్ఠను దెబ్బతీశారని దుయ్యబట్టారు. 'చిన్నప్పుడు మా ఇంటి చుట్టుపక్కల ఎన్నో ముస్లిం కుటుంబాలు ఉండేవి. మా ఇంట్లో కూడా మిగతా పండగలతో పాటు ఈద్ కూడా నిర్వహించేవాళ్లం. ఈద్ రోజున మా ఇంట్లో వంట చేసుకునేవాళ్లం కాదు. ఆ వర్గానికి చెందిన కుటుంబాలే మాకు ఆహారం తెచ్చిఇచ్చేవి. అలాగే మొహర్రంలోనూ భాగమయ్యేవాళ్లం. అలాంటి ప్రపంచంలో నేను పెరిగాను. నా స్నేహితుల్లో చాలా మంది ముస్లింలు ఉన్నారని వెల్లడించారు. అలాగే ఈ ఎన్నికల్లో ఆ వర్గం నుంచి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించగా..ఈ దేశ ప్రజలు తనకు ఓటు వేస్తారని సమాధానం ఇచ్చారు. హిందూ-ముస్లిం అంటూ తేడా చూపడం ప్రారంభించిన రోజు.. ప్రజాజీవితంలో ఉండే అర్హత తనకు ఉండదన్నారు. అలాంటి తేడా ఎన్నటికీ చూపనంటూ ప్రతిజ్ఞ చేశారు. కొద్దిరోజుల క్రితం రాజస్థాన్‌లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. 'ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది.

## తెలంగాణలో క్రమేపీ చల్లబడుతోన్న వాతావరణం

వచ్చే 3 రోజులు వానలు కురిసే అవకాశం

పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్.!

# ఓటమి భయంతోనే ఎపిలో అల్లర్లు



**కఠినంగా అణచివేయాల్సిందే**

**ఎపిలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం**

**ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మడం లేదు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

**న్యూఢిల్లీ:** ఏపీలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని.. ఎన్డీఏ కూటమి గెలుస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఏపీలో అల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఏపీలో కొంత నిరాశ, నిస్పృహ ఉండొచ్చని.. అందుకే అల్లర్లు జరిగి ఉండొచ్చని తెలిపారు. తెలంగాణలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మార్పు రావడంతో అభ్యర్థులు గొడవకు దిగారని అన్నారు. ప్రజలు ఎవరు రిజర్వేషన్ల అంశాన్ని నమ్మలేదని చెప్పారు. నామినేషన్ ఉపసంహరణ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ మాటలు నమ్మలేదన్నారు. కాంగ్రెస్ గుర్తు మారిపోయిందేమో.. ప్రజలు ఆ పార్టీ గుర్తు గాడిద గుడ్డు అని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. ప్రతి ఇంటికి కరపత్రం వెళ్లిందని.. 100 రోజుల్లో అన్ని అమలు చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఒక్క బస్సు పథకం మాత్రమే నడుస్తుందని.. దానికి ఆర్టీసీకి నిధులు చెల్లించడం లేదని అన్నారు. మహిళలకు రూ.2 వేలు, నిరుద్యోగ భృతి, రైతు కూలీలకు రూ. 12 వేలు, తులం బంగారం అన్నారని.. వాటిని కూడా ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. 420 హామీలు రేవంత్ రెడ్డి ఇచ్చారని.. ఇచ్చిన హామీలపై రేవంత్ దృష్టి పెట్టాలని అన్నారు.ఎన్నికల ముందు రేవంత్ మోదీని విమర్శించారని చెప్పారు. ప్రజలు జూన్ 4న దానికి ఫలితం ఏ రకంగా ఉండబోతుందో చూస్తారని తెలిపారు. కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలనిప్రజల పక్షాన తాము పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నీచమైన రాజకీయాలు దిగజారాకుండా రేవంత్ రెడ్డి వ్యవహరించాలని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గడ్డుకాలంలో ఉందన్నారు. ఆర్థిక వనరుల సమీకరణ ఏవిధంగా చేయబోతున్నారో చెప్పాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ పథకాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టం చేయాలన్నారు. హామీలపై కాంగ్రెస్ వైఖరి ఏంటో ప్రజలకి చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రానికి వచ్చారని.. ఆ హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలకు కూడా కొత్త హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

## రూ.34000 కోట్ల కుంభకోణం

దేశంలోనే అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణం

17 బ్యాంకుల నుంచి పెద్దమొత్తంలో మోసం

డిహెచ్‌ఎఫ్‌ఎల్ మాజీ డైరెక్టర్ అరెస్ట్



2 లో



## పదిరోజులపాటు థియేటర్ల బంద్

### ఆక్యుపెన్సీ లేకపోవడమే కారణం

హైదరాబాద్: సినిమా అనేది సగటు ప్రేక్షకుడికి ఆహ్లాదం.. ఆనందాన్ని ఇస్తుంది. ప్రతీరోజు ఎంతో కష్టపడుతూ ఉండే మనిషికి సినిమా కొంత రిలీఫ్‌ను ఇస్తుందని చెప్పొవచ్చు. వీకెండ్ వచ్చిందంటే చాలు చాలా మంది సినిమాలకు వెళుతుంటారు. అయితే ఇటీవల తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కారణంగా పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ కాని పరిస్థితి. దీంతో థియేటర్లు వెళ్లే వారి సంఖ్య తగ్గిపోయింది. ఈ క్రమంలో తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో పది రోజులపాటు థియేటర్లు బంద్ కానున్నాయి. ఆక్యుపెన్సీ తక్కువ ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరామం ప్రకటించాయి. శుక్రవారం నుంచి పది రోజులపాటు షోలు వేయవద్దని తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు అలాగే ఇతర కారణాలతో ఇటీవల పెద్ద సినిమాలు రిలీజ్ కావడం లేదు. దీంతో సినిమా హాళ్ళకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. నగరాలతో పోలిస్తే పట్టణాలు అలాగే మండలాలలో ఇది మరింత దారుణంగా ఉందంటూ.. తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఈమేరకు నిర్ణయం తీసుకుంది.

# కరెంట్ విషయంలో ప్రభుత్వానిదే వైఫల్యం

**ఉద్యోగులపై నెపం నెట్టడం దారుణం**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**ఐదు నెలల్లోనే విద్యుత్ వ్యవస్థను కుప్పకూల్చిన కాంగ్రెస్**

**కరెంట్ కోతలు సరిదిద్దాలనే చిత్తశుద్ధి సిఎంకు లేదు**



**సిద్దిపేట:** కరెంట్ కోతల విషయంలో సీఎం రేవంత్ తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతి పక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు మోపడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ రంగ వైఫల్యాలకు నేనే బాధ్యుడిని అన్నట్టుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వైఖరి ఆడరాక పాత గజ్జెలు అనే సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు.. విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించిందని.. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపిందని గుర్తు చేశారు. కేవలం ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్ప కూల్చిందని.. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు, ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై రేవంత్ రెడ్డి నిరాధార ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను చీటికి మాటికి నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయడమేనన్నారు. విద్యుత్ ఉద్యోగులపై నెపం నెట్టడమే తప్ప కరెంటు కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి సీఎంకు లేకపోవడం దురదృష్ట కరమన్నారు. సీఎం ఇలాంటి చిల్లరమల్లర చేష్టలు మాని కేసీఆర్ హయాంలో రెప్ప పాటు కూడా పోని విధంగా 24 గంటల విద్యుత్‌ని ఇచ్చినట్టుగా అన్ని రంగాలకు సరఫరా చేస్తే మంచిదన్నారు. తన లాగే అందరూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతారని సీఎం భ్రమల్లో ఉన్నట్టున్నారని.. వాటిని వీడి పాలన పై దృష్టి పెడితే మంచిదంటూ చురకలంటించారు.

# గర్భంలో పిండానికి కూడా జీవించే హక్కు ఉంటుంది

**చట్టానికి విరుద్ధంగా ఉత్తర్వులను జారీ చేయలేం**

**అవివాహిత పిటిషన్‌పై సుప్రీం కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ:** గర్భంలోని పిండానికి కూడా జీవించే ప్రాథమిక హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 27 వారాల గర్భాన్ని తొలగించాలని 20 ఏళ్ల అవివాహిత దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించేందుకు సుప్రీంకోర్టు ఈ రోజు నిరాకరించింది. మే 3న తన గర్భాన్ని తొలగించేందుకు నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తున్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. మేము చట్టానికి విరుద్ధంగా ఏ ఉత్తర్వులను జారీ చేయలేము అని ధర్మాసనం స్పష్టం చేసింది. కడుపులో ఉన్న బిడ్డకు కూడా జీవించే హక్కు ఉంటుందని, దాని గురించి మీరు ఏం అంటారు..? అని మహిళ తరుపు న్యాయవాదిని ప్రశ్నించింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం కేవలం తల్లి గురించి మాత్రమే మాట్లాడుతుందని మహిళ తరపు న్యాయవాది తెలిపారు. ఇది తల్లుల కోసం తయారు చేయబడిందని చెప్పారు. గర్భం దాల్చి 7 నెలలకు పైగా అయిందని ధర్మాసనం పేర్కొంది. పిల్లల మనుగడ హక్కు పరిస్థితి ఏంటి..? దీనిని మీరు ఎలా పరిష్కరిస్తారు..? అని బెంజ్ ప్రశ్నించింది. పిండం కడుపులో ఉందని, బిడ్డ ప్రసవించే వరకు అది తల్లి హక్కు అని న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. "ఈ దశలో పిటిషనర్ తీవ్రమైన బాధాకరమైన పరిస్థితుల్లో ఉన్నారని, ఆమె బయటకు కూడా రాలేదు, ఆమె నీట్ పరీక్ష కోసం క్లాసెస్‌కి వెళ్తుందని, ఆమె చాలా బాధాకరమైన స్థితిలో ఉన్నారు. ఆమె ఈ దశలో సమాజాన్ని ఎదుర్కోలేకపోతోంది" అని న్యాయవాది చెప్పారు. ఆమె మానసిక, శారీరక శ్రేయస్సును పరిగణలోకి తీసుకోవాలని న్యాయవాది వాదించారు. ఏప్రిల్ 25న పిండం, పిటిషనర్ పరిస్థితిని నిర్ధారించడానికి మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఎయిమ్స్‌ని ఆదేశించామని, మే 3న తన ఉత్తర్వుల్లో హైకోర్టు పేర్కొంది. మెడికల్ బోర్డు నివేదిక ప్రకారం.. పిండంలో పట్టుకతో వచ్చే అసహజత ఏం లేదని, గర్భాన్ని కొనసాగించడం వల్ల తల్లికి ఎలాంటి ప్రమాదం లేదని హైకోర్టు పేర్కొంది. కాబట్టి భ్రూణ హత్య నైతికంగా, చట్టపరంగా అనుమతించబడదు అని చెప్పింది. పిటిషనర్ హైకోర్టు ముందు తన కడుపులో అసౌకర్యంగా అనిపించిందని ఏప్రిల్ 16న పేర్కొంది. అల్ట్రాసౌండ్ స్కాన్ చేయగా, ఆమె 27 వారాల గర్భవతి అని తేలింది. ఇది చట్టబద్ధంగా అనుమతించే 24 వారాల పరిమితిని దాటిపోయింది. చట్టం ప్రకారం, వైద్య బోర్డు ద్వారా పిండం అసాధారణంగా ఉండటం లేదా తల్లికి ప్రమాదం పొంచి ఉన్నప్పుడు మాత్రమే 24 వారాల కన్నా ఎక్కువ వ్యవధి గర్భాన్ని రద్దు చేయడానికి అనుమతించబడుతుంది.

# తెలంగాణలో క్రమేపీ చల్లబడుతోన్న వాతావరణం

హైదరాబాద్: తెలంగాణలో వాతావరణం క్రమేపీ చల్లబడుతోంది. ఎండల తీవ్రత తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు.. ప్రస్తుతం 40 డిగ్రీలకు పడిపోయింది. దీనికి కారణంగా ఉపరితల ఆవర్తనమే అని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని.. దీని కారణంగా రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్నారు. బుధవారం.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.గురువారం.. ఉరుములు, మెరుపులు, 40-50 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. అలాగే ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. శుక్రవారం.. ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. గత ఏడాదిలా కాకుండా ఈసారి తెలుగు రాష్ట్రాలను గట్టిగా పలకరిస్తామంటున్నాయి నైరుతి రుతుపవనాలు. విపరీతమైన ఎండలు ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి పలకరిస్తుందంటోంది. ఈనెల 19వ తేదీన అండమాన్ నికోబార్ దీవులను నైరుతి రుతు పవనాలు తాకుతాయి. ఆ తర్వాత కేరళను పలకరించి.. తెలుగు రాష్ట్రాలకు చల్లని మబ్బులు దూసుకొస్తాయి. గత ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయిన నేపథ్యంలో.. ఈసారి రుతు పవనాలు ఎలా ఉండబోతున్నాయి? వర్షాలు సమృద్ధిగా పడతాయా? సాధారణంగా ఉంటాయా? ఇప్పుడు ఇదే ఉత్కంఠ రేపుతోంది. అయితే ఈసారి వర్షపాతం బాగా నమోదవుతుందని చెబుతోంది వాతావరణ శాఖ. ఎల్ నినో ప్రభావం తగ్గి, లా నినో ప్రభావం రాబోతుండడం దీనికి దోహదం చేస్తుందంటున్నారు అధికారులు. ప్రస్తుత పరిస్థితులను బట్టి ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని ఇప్పటికే ఐఎండీ అంచనా వేసింది. రుతుపవనాలు ఆశాజనకంగా ఉంటాయని, వర్షాలు కురిసేందుకు అనువైన వాతావరణం ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ ఏడాది ప్రస్తుతానికి అనుకూల పరిస్థితులే ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తొలకరి పలకరింపు కోసం తెలుగు రాష్ట్రాలు తెగ ఎదురు చూస్తున్నాయి.



# రూ.34000 కోట్ల కుంభకోణం

న్యూఢిల్లీ :దేశంలో బ్యాంకింగ్ మోసాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విజయ్ మాల్యా, నీరవ్ మోదీలు పెద్ద ఎత్తున బ్యాంకు మోసాలకు పాల్పడగా, వారిపై కేసు ఇంకా కొనసాగుతూనే ఉంది. వారు విదేశాల్లో తలదాచుకుని తప్పించుకుని ఉన్నారు. ఇప్పుడు మరో బ్యాంకు కుంభకోణం చోటు చేసుకుంది. 34000 కోట్ల బ్యాంకు మోసం కేసులో డిహెచ్ఎఫ్ఎల్ మాజీ డైరెక్టర్ ధీరజ్ వాధవాన్‌ను సిబిఐ అరెస్టు చేసింది. ధీరజ్ వాధవాన్‌ను అరెస్టు చేసిన తర్వాత, ఢిల్లీలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు అతన్ని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. వాధావన్ 17 రుణ బ్యాంకులతో ఈ మోసానికి పాల్పడ్డాడు. ఇది ఇప్పటివరకు దేశంలో అతిపెద్ద బ్యాంకింగ్ మోసం. 34,000 కోట్ల విలువైన 17 బ్యాంకుల కన్సార్టియం మోసానికి సంబంధించి సీబీఐ ఇప్పటికే కేసు నమోదు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ బ్యాంకుల కన్సార్టియంకు నాయకత్వం వహిస్తోంది. 2022లోనే బ్యాంకు మోసం కేసులో ధీరజ్ వాధావన్ పేరును సీబీఐ ఛార్జ్ షీట్‌లో చేర్చారు. అదే సమయంలో ఇది దేశ బ్యాంకింగ్ చరిత్రలో అతిపెద్ద మోసంగా పరిగణించబడుతుంది. ఇంతకు ముందు కూడా యెస్ బ్యాంక్ కుంభకోణం కేసులో ధీరజ్ వాధవాన్‌ను సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం అతను ఈ కేసులో బెయిల్‌పై ఉన్నాడు.డిహెచ్ఎఫ్ఎల్ సిఎండి కపిల్ వాధావన్, డైరెక్టర్ ధీరజ్ వాధావన్ సహా మొత్తం 74 మంది, 57 కంపెనీలపై సిబిఐ న్యూఢిల్లీలోని ప్రత్యేక కోర్టు ఆఫ్ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 17 బ్యాంకుల్లో మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఈవో హర్షిల్ మెహతా పేరును కూడా చార్జ్ షీట్‌లో చేర్చారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదుపై దాఖలు చేసిన %ఝా×=, ఐఎఖీ% కపిల్ వాధావన్, డైరెక్టర్‌గా ఉన్న ధీరజ్ వాధావన్, ఇతర నిందితులతో కలిసి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని 17 బ్యాంకులతో మోసం చేయడానికి కుట్ర పన్నారని పేర్కొంది. నేరపూరిత కుట్ర చేసి రూ.42,871.42 కోట్ల రుణం ఇవ్వాలని ఈ బ్యాంకులను కోరింది. భారీ మొత్తంలో రుణం తీసుకుని దుర్వినియోగం చేశారు. సీబీఐ ప్రకారం.. జూలై 31, 2020 నాటికి 17 బ్యాంకుల కన్సార్టియం బకాయిల కారణంగా రూ. 34615 కోట్ల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

**అకాల వర్షాలతో**
**తడిసిన ధాన్యం**
**పలుచోట్ల వర్షానికి**
**కొట్టుకుపోయిన నష్టం**
**ప్రకటనలే తప్ప కానరాని**
**కార్యాచరణ**
**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ**
**అన్నదాతలు**
**పలుచోట్ల నిరసనలు..ధర్నాలు..**
**రాస్తారోకోలు**
**బీబీనగర్ వద్ద జాతీయ**
**రహదారిపై ధర్నాతో**
**నిలిచిపోయిన ట్రాఫిక్**

**హైదరాబాద్:** వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం సాగుతుంది. ఇటీవల కురిసిన అకాల
వర్షాలతో వరిధాన్యం తడిసి ముద్దయ్యింది. అంతేకాకుండా తేమ శాతం కూడా పెరిగింది. అకాల వర్షాలతో పలు జిల్లాల్లో ధాన్యం తడిసింది. కల్లాల్లో పోసిన ధాన్యంతో పాటు, మార్కెట్ యార్డుల్లోనూ ధాన్యం తడిసి ముద్దయ్యింది. పలుచోట్ల కొట్టుకు పోయింది. దీంతో రైతులు లబోలదిబోమంటున్నారు. ధన్యం కొంటామని అంటున్నప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో అధికారులు జాప్యం చేస్తున్నారు . దీంతో అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా.. వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలు కురిశాయి. దీంతో ఐకెపి కేంద్రాల వద్ద వరిధాన్యం తడిసి పోయింది. ఇప్పటికీ కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. అంతేకాకుండా తేమ శాతం పెరిగిపోయింది. దీంతో తేమ శాతం ఆధారంగానే ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే.. తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో రైతులు ఆందోళన చేశారు. తడిసిన పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 20 రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకొచ్చినా కొనుగోలు చేయడం లేదని రైతులు రోడ్కెక్కారు. అదే విధంగా పరిధాన్యం తడిసిపోవడంతో తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేస్తున్నారు. ఇంకా 20 శాతం వరకు కొనుగోలు చేయలేదు. ఇప్పుడు నాతవరణం కూడా మారిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు రానున్నాయి. ఖరీఫ్ సీజన్ కూడా ఆరంభంకానుంది. వెంటనే.. పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల వరిధాన్యం కొనుగోలు చేసినా.. సకాలంలో డబ్బులు రావడం లేదు. ఈ నాలుగైదు రోజుల్లో వరిధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచిస్తున్నారు. పూర్తి స్థాయిలో పరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. సకాలంలో వరిధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అకాల వర్షాల కారణంగా వరిధాన్యం తడిసిపోయిందని రైతులు చెబుతున్నారు. తేను శాతం పేరుతో సరిగా కొనుగోలు చేయడం లేదని అంటున్నారు. వెంటనే పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకచోట్ల ఇదే పరిస్థితి ఉండడంతో ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కోనుగోలు చేయక పోవడంతో ప్రభుత్వంపై మండి పడుతున్నారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు ఆందోళన బాటపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తూ, రోడ్లపై బైఠాయిస్తూ తమ నిరసనను తెలుపుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్నదాతలు ఆందోళన బాటపట్టారు.
నెల గడుస్తున్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు, బుధవారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. స్థానిక తహసీల్దార్ శ్రీధర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. కాగా, అంతకుముందు భువనగిరి మండలం పచ్చళ్లపాడు తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వడ్లు కొనకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# రైతులపై ఇంత నిర్లక్ష్యమా

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించి రాజకీయాలపైనే దృష్టి పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. రైతులు ఆందోళన చెందుతున్నా చీమకుట్టినట్లుగా లేదన్నారు.
బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలుపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. తరుగు పేరుతో క్వింటాల్‌కు మూడు కేజీలు తీస్తున్నారని.. రైతులకు అన్యాయం చేయొద్దని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ రోడ్డెక్కి ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. గతంలో తరుగుపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలు ఇప్పుడు ఎందుకు పట్టించుకోరని అన్నారు. ఇకపోతే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో నాలుగు సార్లు బీఆర్ఎస్ మాత్రమే గెలిచిందని తెలిపారు. కేసీఆర్‌కు బలాన్ని చేకూర్చేలా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మెగా డీఎస్సీ దగా అయిందన్నారు. ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు తానే ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారన్నారు. ప్రశ్నించే గొంతు.. పార్టీ ఉంటేనే ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఒక బ్లాక్ మెయిలర్‌ను కాంగ్రెస్ పార్టీ పోటీలో పెట్టిందని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే నల్గొండలో నయీమ్ లాంటి వ్యక్తిని తయారు చేసినవాళ్ళం అవుతామన్నారు. ఉద్యోగులను ముఖ్యమంత్రి నిందించటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి దిక్కుమాలిన మాటలు మాట్లాడొద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణ ఖేడ్‌లో టీచర్లపై లాఠీ ఛార్జ్ చేస్తారా అంటూ మండిపడ్డారు. మూడు లక్షల ఎనభై కోట్ల అప్పు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసిందని రిజర్వ్ బ్యాంకు నివేదిక రిలీజ్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అంటూ ఫేక్ ప్రచారం చేస్తోందన్నారు. దీనికి సీఎం, డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ఊసరవెల్లిలా మాట్లాడుతున్నారన్నారు. హైదారాబాద్ విషయంలో బీజేపీ ఏం చేయబోతుందో జూన్ 4 తర్వాత తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# మాట ఇచ్చా.. మాఫీ చేయాల్సిందే

హైదరాబాద్: ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపు రుణమాఫీకి అవసరమైన నిధులను సమీకరించేందుకు ఉన్న వివిధ మార్గాలపై అధికారులతో చర్చించారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీకి సంబంధించిన విధి విధానాలతో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలిచ్చారు. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో బుధవారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. "అవసరమైతే రైతుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సరిపడే నిధులను సర్దుబాటు చేయాలి. రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకున్నందున, నిర్ణీత గడువులోగా నిధులను సమీకరించే ప్రయత్నాలు పూర్తి చేయండి. భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు వేగవంతం చేయండి. రైతు రుణమాఫీకి సంబంధించి మహారాష్ట్ర, రాజస్థాన్, ఇతర రాష్ట్రాలు అనుసరించిన విధానాలను అధ్యయనం చేయండి. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి. దళారుల జోక్యం ఉండకూడదు. రైతు నుంచి పంటను కొని.. మిల్లింగ్ చేసి రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందించేలా చర్యలు చేపట్టండి. వర్షాకాలం ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలి. కల్లాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా వీలైనంత త్వరగా ధాన్యం కొనుగోళ్లు జరగాలి. తడిసిన ధాన్యం, తేమ విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడండి. అక్రమాలకు పాల్పడే రైస్ మిల్లర్లపై ఉక్కు పాదం మోపాల్సిందే. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

# రూ.34000 కోట్ల కుంభకోణం

**న్యూఢిల్లీ:** దేశంలో బ్యాంకింగ్ మోసాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విజయ్ మాల్యా, నీరవ్ మోదీలు పెద్ద ఎత్తున బ్యాంకు మోసాలకు పాల్పడగా, వారిపై కేసు ఇంకా కొనసాగుతూనే ఉంది. వారు విదేశాల్లో తలదాచుకుని తప్పించుకుని ఉన్నారు. ఇప్పుడు మరో బ్యాంకు కుంభకోణం చోటు చేసుకుంది. 34000 కోట్ల బ్యాంకు మోసం కేసులో డిహెచ్ఎఫ్ఎల్ మాజీ డైరెక్టర్ ధీరజ్ వాధవాన్‌ను సిబిఐ అరెస్టు చేసింది. ధీరజ్ వాధవాన్‌ను అరెస్టు చేసిన తర్వాత, ఢిల్లీలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు అతన్ని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. వాధావన్ 17 రుణ బ్యాంకులతో ఈ మోసానికి పాల్పడ్డాడు. ఇది ఇప్పటివరకు దేశంలో అతిపెద్ద బ్యాంకింగ్ మోసం. 34,000 కోట్ల విలువైన 17 బ్యాంకుల కన్సార్టియం మోసానికి సంబంధించి సీబీఐ ఇప్పటికే కేసు నమోదు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ బ్యాంకుల కన్సార్టియంకు నాయకత్వం వహిస్తోంది. 2022లోనే బ్యాంకు మోసం కేసులో ధీరజ్ వాధావన్ పేరును సీబీఐ ఛార్జ్ షీట్‌లో చేర్చారు. అదే సమయంలో ఇది దేశ బ్యాంకింగ్ చరిత్రలో అతిపెద్ద మోసంగా పరిగణించబడుతుంది. ఇంతకు ముందు కూడా యెస్ బ్యాంక్ కుంభకోణం కేసులో ధీరజ్ వాధవాన్‌ను సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం అతను ఈ కేసులో బెయిల్‌పై ఉన్నాడు.డిహెచ్ఎఫ్ఎల్ సిఎండి కపిల్ వాధావన్, డైరెక్టర్ ధీరజ్ వాధావన్ సహా మొత్తం 74 మంది, 57 కంపెనీలపై సిబిఐ న్యూఢిల్లీలోని ప్రత్యేక కోర్టు ఆఫ్ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 17 బ్యాంకుల్లో మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఈవో హర్షిల్ మెహతా పేరును కూడా చార్జ్ షీట్‌లో చేర్చారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదుపై దాఖలు చేసిన %ఝా×=, ఐఎఖీ% కపిల్ వాధావన్, డైరెక్టర్‌గా ఉన్న ధీరజ్ వాధావన్, ఇతర నిందితులతో కలిసి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని 17 బ్యాంకులతో మోసం చేయడానికి కుట్ర పన్నారని పేర్కొంది. నేరపూరిత కుట్ర చేసి రూ.42,871.42 కోట్ల రుణం ఇవ్వాలని ఈ బ్యాంకులను కోరింది. భారీ మొత్తంలో రుణం తీసుకుని దుర్వినియోగం చేశారు. సీబీఐ ప్రకారం.. జూలై 31, 2020 నాటికి 17 బ్యాంకుల కన్సార్టియం బకాయిల కారణంగా రూ. 34615 కోట్ల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# కోవిడ్ వ్యాక్సిన్ తర్వాత శరీరం పనిచేయడం లేదు

## కోవిడ్ వ్యాక్సిన్ పై మహిళ కేసు నమోదు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రాజెనాకా వ్యాక్సిన్‌పై మరో మహిళ దావా వేసింది. క్లినికల్ ట్రయల్స్ సమయంలో ఇచ్చిన వ్యాక్సిన్ తనను పూర్తిగా వికలాంగురాలిగా మార్చిందని మహిళ చెప్పింది. ఇప్పుడు ఆమె శరీరం మునపటిలా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. సంస్థ వైద్యం అందించడం లేదని ఆరోపించింది. విశేషమేమిటంటే బ్రిటన్‌లో ఇప్పటికే 50 మందికి పైగా ఆస్ట్రాజెనెకాపై దావా వేశారు. 42 ఏళ్ల బ్రే డ్రెస్సెన్ అమెరికాలో ఆస్ట్రాజెనెకా కోవిడ్ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్‌లో పాల్గొన్నారు. 2020 లో విచారణలో పాల్గొన్న తర్వాత.. అతను తీవ్రమైన నరాల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. ఈ బ్రిటిష్ వ్యాక్సిన్‌ను అమెరికాలో పరీక్షించారు. కానీ ఉపయోగం కోసం ఆమోదించబడలేదు. పరిశోధన ఫలితంగా తగిలిన గాయాల చికిత్సకు కంపెనీ చెల్లిస్తుందని వాగ్దానం చేసిన కంపెనీతో తాను ఒప్పందం కుదుర్చుకున్నానని డ్రస్సెన్ పేర్కొన్నారు.నవంబర్ 2020 లో వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత.. ఆమె తన శరీరమంతా ముడతలు పడటం ప్రారంభించిందని మహిళ చెప్పింది. దీని తరువాత కూడా అస్ట్రాజెనెకా తన చికిత్స కోసం చేసిన ఖర్చులను చెల్లించలేదు. పెరిఫెరల్ న్యూరోపతితో బాధపడుతున్న తర్వాత తాను పని చేయలేకపోతున్నానని ఆమె వార్తాపత్రికతో చెప్పింది. "నేను వ్యాక్సిన్ కారణంగా నా ఉద్యోగాన్ని కోల్పోయాను. ఇప్పటికీ వైకల్యంతో ఉన్నాను" అని డ్రెస్సెన్ చెప్పారు. 'వారంలో ఏడు రోజులూ రోజుకు 24 గంటలూ తల నుంచి కాలి వరకు నా శరీరమంతా సూదులు గుచ్చినట్లు అనిపిస్తుంది' అని ఆమె చెప్పింది. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత తాను చాలాసార్లు ఆసుపత్రిలో చేరానని, దాని వల్ల బిల్లు వేల డాలర్లకు చేరుకుందని ఆమె చెప్పింది. మానసిక క్షోభ, ఆదాయ నష్టం, రవాణా, న్యాయపరమైన రుసుములను క్లెయిమ్ చేస్తోంది. మహిళ వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు.

# రిగ్గింగ్ చేసి గెలిచే గెలుపు కూడా ఒక గెలుపేనా

## హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీ లత

**హైదరాబాద్:** హైదరబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎం నేతలు అక్రమ రిగ్గింగ్ కు పాల్పడ్డారని హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీ లత ఆరోపించారు. ఇవాళ ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రిగ్గింగ్ చేసి గెలిచే గెలుపు కూడా ఒక గెలుపేనా అని విమర్శించారు. 16 సంవత్సరాల ముస్లిం బాలిక రెండు సార్లు ఓటు వేయడానికి వచ్చి దొరికిందని, ఆ బాలిక పై కేసు నమోదు చేయకుండా తల్లితండ్రులకు అప్పగించి పంపించారని ఆమె ఆరోపించారు. రిగ్గింగ్ ఆపడానికి వెళ్లిన నాపై వేల మంది రౌడి మూకలు దాడికి యత్నించారని, రిగ్గింగ్ జరుగుతున్నా అక్కడ ఉన్న పోలీసులు స్పందించలేదని మాధవీ లత మండిపడ్డారు. ఇది భారత దేశమేనా.. ఇక్కడ 144 సెక్షన్ ఉండదా..? అని ఆమె ప్రశ్నించారు. ఈ రిగ్గింగ్ పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని, అవసరమైతే రీ పోలింగ్ పెట్టడానికి ఎంత దూరమైనా వెళ్ళడానికి సిద్ధమని ఆమె వెల్లడించారు. రేపు ముంబైలో ప్రచారానికి వెళ్ళాలని పార్టీ ఆదేశించిందని అక్కడికి వెళ్తున్నట్లు తెలిపారు. ఇదిలాఉంటే.. పోలింగ్ రోజు హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని వివిధ పోలింగ్ బూత్‌ల్లో పర్యటించిన మాధవీలత.. రిగ్గింగ్ జరుగుతుందనే అనుమానంతో ఓ ముస్లిం మహిళను బురా? తీసి ఆమె ముఖాన్ని ఓటర్ స్లిప్‌లో ఉన్న ఫొటోతో సరిపోల్చి చూశారు. ఈ ఘటన వివాదస్పదంగా మారడంతో కన్నెర్రజేసిన ఈసీ.. ఆమెపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈసీ ఆదేశాలకు ఆమెపై మలక్ పేట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగానే.. హైదరాబాద్‌లో రిగ్గింగ్ జరిగిందని.. రీ పోలింగ్ నిర్వహించాలని మాధవీలత డిమాండ్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆమె డిమాండ్‌పై ఈసీ ఏ విధంగా రియాక్ట్ అవుతుందనేది స్టేట్ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# కెనడా అడవుల్లో అకస్మాత్తుగా భారీ అగ్నిప్రమాదం

**ఫోర్ట్ మెక్‌ముర్రే:** కెనడా అడవుల్లో అకస్మాత్తుగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దాదాపు 25 వేల ఎకరాల్లో అడవి తగలబడిపోతుంది. పాలనా యంత్రాంగం మంటలను అదుపు చేయలేకపోయారు. సమీప ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. ఆందోళన కలిగించే విషయం ఏంటంటే.. మంటలు కదులుతున్న దిశలో చమురు రిజర్వాయర్ ఉంది. కెనడాలో ఈ అగ్నిప్రమాదం ఇప్పుడు ఫోర్ట్ మెక్‌ముర్రే వైపు కదులుతోంది. మంటలు నివాస ప్రాంతాలు, చమురు నిక్షేపాల వైపు వేగంగా కదులుతున్నాయని మంగళవారం పరిపాలన తెలిపింది. వేడిగాలులు, పొడి వాతావరణమే అగ్నిప్రమాదానికి కారణమని చెబుతున్నారు. దట్టమైన అడవుల నుంచి చెలరేగిన మంటలు ఇప్పుడు పశ్చిమ కెనడాలోని ఆయిల్ టౌన్ ఫోర్ట్ మెక్‌ముర్రేకు చేరుతున్నాయి. ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, ఇక్కడ నాలుగు ప్రాంతాలకు చెందిన సుమారు 6000 మంది ప్రజలు తమ ఇళ్లను ఖాళీ చేయాలని ఆదేశించారు.

# ఎల్ అండ్ టికి 2 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం

**విశాఖపట్టణం:** కేంద్ర ప్రభుత్వం రక్షణరంగానికి అవసరమైన 5 ఫ్లీట్ సపోర్టు నౌకలను సుమారు రూ.20 వేల కోట్లతో నిర్మించడానికి విశాఖలో హిందూస్థాన్ షిప్‌యార్డుకు ఆర్డరు ఇచ్చింది. కానీ హిందూస్థాన్ షిప్‌యార్డు యాజమాన్యం ఇందులో 2 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం రాజకీయ ఒత్తిడితో ఎల్ అండ్ టి కి ఇవ్వడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. ఈ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు తెలిపారు.
బుధవారం విశాఖ జిల్లా సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ జరిగింది. ఈ ప్రెస్‌మీట్‌లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎం.కుమార్ మంగళం పాల్గన్నారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ?. విశాఖ షిప్‌యార్డుకు పూర్వవైభవం తెచ్చే వర్కు ఆర్డర్లు వచ్చినా వాటిని ప్రైవేట్ ఎల్ అండ్ టి కంపెనీకి నామినేషన్ బేసెస్‌లో అప్పగించడం ప్రమాదకరమన్నారు. దేశంలో విశాఖ షిప్‌యార్డుకు సహజ సిద్ధమైన యార్డు, డ్కెడాక్‌లున్నాయన్నారు. గతంలో 7500 మంది పర్మినెంట్ నైపుణ్య కార్మికులు పనిచేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. 82 వసంతాలు పూర్తి చేసుకున్న మొట్ట మొదటి నౌక నిర్మాణ సంస్థ హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ అని? ఇప్పటికి సుమారు 200 పైబడి విభిన్న నౌకల నిర్మాణం చేసిన ఘనత షిప్‌యార్డ్‌కు ఉందని వివరించారు. విశాఖ హిందూస్థాన్ షిప్‌యార్డును బలహీనపరిచే విధంగా చైర్మన్ హేమంత్ ఖత్రీ నిర్ణయాలు చేయడం షిప్‌యార్డు అభివఅద్ధికి ఆటంకం అని నరసింగరావు ఆరోపించారు. క్రితం నెల డిఫెన్స్ సెక్రటరీ శ్రీ గిరిధర్ అరమనే షిప్‌యార్డ్ కు విచ్చేసిన సందర్భంగా ? కార్మికులు 5 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం చేపడతామని, ఆర్డర్లు ప్రైవేట్ వారికి ఇవ్వకుండా చైర్మన్‌ను ఆదేశించాలని కోరినా యాజమాన్యం, ప్రభుతం ఎల్ అండ్ టికి 2 నౌకల నిర్మాణం అప్పగించే చర్యలు చేపట్టడం గర్హనీయమన్నారు. వెంటనే ఈ చర్యలు నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతే కాకుండా రెండు సంవత్సరాల క్రితమే స్లిప్‌వే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.5 వేల కోట్లు బ్యాంక్ రుణాలు యాజమాన్యం తీసుకున్నది కానీ, మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నేటికి చర్యలు తీసుకోలేదు అని చెప్పారు. కానీ, వడ్డీలు మాత్రం ప్రతీనెలా బ్యాంకులకు చెల్లిస్తున్నదన్నారు. కావాలని ఎల్ అండ్ టి కి ఐదు ఫ్లీట్ల నౌకల నిర్మాణం అప్పగించడానికి సిఎండి కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత 2 సంవత్సరాల నుండి ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో సిఎండి సమాధానం చెప్పాలని నరసింగరావు డిమాండ్ చేశారు. నౌక నిర్మాణానికి అవసరమైన అన్ని తరగతుల ఉద్యోగులు, కార్మికులు, అధికారులు, టెక్నికల్, నాన్ టెక్నికల్ నియామకం చేపట్టాలని కోరారు. ఈ మధ్య కాలంలో చేపట్టిన అధికారుల
నియామక విధానంలో మాజీ నేవీ అధికారుల నియామకంలో మేనేజర్ కేడరు చెప్పి ఎజిఎం, జిఎంల వేతనాలు చెల్లించే పద్ధతి కి స్వస్తి పలకాలని అన్నారు. ఇప్పటి చైర్మన్ హేమంత్ ఖత్రితో సహా అనేక మంది నిబంధనలకు విరుద్ధంగా గత చైర్మన్ శరత్ బాబు ఆధ్వర్యంలో అధిక మొత్తంలో జీతాలతో జరిగిన నియామకలపై కాగ్ తప్పుపట్టినా నేటికీ అదే విధంగా నియామకాలు జరపడాన్ని సిఐటియుగా ఖండిస్తూన్నామన్నారు. ఎలాంటి అవినీతికి, ఆశ్రితపక్ష పాతానికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టాలని నరసింగరావు డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలలో షిప్‌యార్డ్‌కు వచ్చిన భారీ వర్క్ఆర్డర్‌ను షిప్‌యార్డు ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నదో సిఎండి సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ వర్క్ ఆర్డర్ల ఆధారంగా పూర్వ వైభవానికి పుంజుకునే అవకాశం షిప్‌యార్డుకు వచ్చిందని అన్నారు. సిఎండి తీసుకొనే తప్పుడు నిర్ణయాల వలన షిప్‌యార్డు నాశనం అవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎఫ్.ఎస్.ఎస్ 5 షిప్పులను, షిప్‌యార్డులోనే కట్టాలని, ఎల్ అండ్ టి, ఎస్.ఇ.డి.ఎస్ కొచ్చిన్ కు, అలాగే ఫిన్కాంటియరీ సంస్థకు కు ఇచ్చిన ఆర్డర్లు వెనక్కు తీసుకోవాలని నరసింగరావు డిమాండ్ చేశారు.

# పోలింగ్‌లో మహిళా ఓట్లే కీలకం

నిజామాబాద్: మొన్నటి లోక్‌సభకు జరిగిన పోలింగ్‌లో మహిళలే ఎక్కువగా పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో మహిళా ఓటర్లు బారులు తీరారు. లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నిజామాబాద్ లోక్‌సభ స్థానంలో మొత్తం 17,04,867 మంది ఓటర్లకు గాను 12,26,133 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో మహిళలే ఎక్కువగా ఉన్నారు. 6,73,629 మంది స్త్రీలు ఓటు వేయగా, 5,52,465 మంది పురుషులు, 39 మంది ఇతరులు ఓటేశారు. మగవారి కన్నా 1.21 లక్షల మంది స్త్రీలు అత్యధికంగా ఓటు వేయడం అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించనున్నది. నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో 71.92శాతం పోలింగ్ నమోదయ్యింది. లోక్‌సభ ఎన్నికల పర్వం ముగిసింది. ప్రజాతీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. అయితే, పెరిగిన పోలింగ్ శాతం ఏ పార్టీకి ప్రయోజనకరం అన్నది .

VC వేగుచుక్క



# శీతాకాలంలో బరువు తగ్గాలంటే..

శీతాకాలంలో కొందరు బరువు పెరుగుతారు. ఈ సీజన్‌లో కొన్ని పండ్లు మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది. శీతాకాలంలో చాలామంది బరువు పెరుగుతారని చెబుతున్నాయి కొన్ని అధ్యయనాలు. శీతాకాలంలో చల్లటి వాతావరణం కారణంగా ఉదయాన్నే లేచి వ్యాయామం చేయడానికి కాస్త బద్ధకంగా ఉంటుంది. దీంతో ఫిట్‌నెస్ అదుపు తప్పుతుంది. చలికాలంలో శరీరానికి ఎండ తగలకపోవడం వల్ల సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (ఎస్ఏడీ) సమస్య తలెత్తే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇది ఒక రకమైన డిప్రెషన్ లాంటిదే. దీని కారణంగా ఆహారపు కోరికలు, మోతాదుకు మించి ఆహారం తీసుకోవడం వంటివి తలెత్తుతాయి. దీనికారణంగా బరువు పెరిగే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో కొన్ని ఫ్రూట్స్ మన డైట్‌లో యాడ్ చేసుకుంటే బరువు తగ్గడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. ఇవి మన శరీర జీవక్రియను మెరుగుపరుస్తాయి, తద్వారా శరీరంలో కొవ్వు త్వరగా కరుగుతుంది. శీతాకాలంలో మీ బరువును తగ్గించే పండ్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.



కమల..కమల పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కమల పండులో కేలరీలు తక్కువగా ఉంటాయి, పొటాషియం, మినరల్స్, ఫోలేట్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు బరువు తగ్గడానికి సహాయపడతాయి. కమల పండులో ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియకు సహాయపడుతుంది, కడుపును నిండుగా ఉంచుతుంది. వీటితో పాటు డి-విటమిన్ కూడా సమృద్ధిగా లభిస్తుంది. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడమే కాదు.. ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా కాపాడతాయి.

గ్రేప్ ఫ్రూట్..జర్నల్ ఆఫ్ మెడిసినల్ ఫుడ్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, గ్రేప్ ఫ్రూట్‌లో ప్లేసిబో సమూహం.. బరువును తగ్గించడానికి తోడ్పడతాయి. గ్రేప్ ఫ్రూట్‌లే కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి బరువును తగ్గించడానికి సహాయపడతాయి. ఈ వెరైటీ మిర్చీ మీ ఆహారంలో చేర్చుకుంటే.. ఇమ్యూనిటీ పెరగడమే కాదు, గుండెకు కూడా మంచిదే..!

బెర్రీలు.. రాస్ప్బెర్రీస్, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్ వంటి బెర్రీలలో కేలరీలు తక్కువగా ఉంటాయి, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. బెర్రీల్లో పోషకాలు, ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి, అనేక దీర్ఘకాలిక సమస్యలను దూరం చేయాడానికి సహాయపడతాయి.





నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రచురించిన ఒక పరిశోధన ప్రకారం, కివీలో విటమిన్లు పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్, ఐరన్, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కివీ పండులో ఫైబర్ అధికంగా ఉంటుంది, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. మీడియం-సైజ్ కివిలో దాదాపు 50 కేలరీలు ఉంటాయి. కివీలోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది, కడుపు ఎక్కువసేపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఎక్కువ సేపు ఆకలి వేయదు. దీంతో, మీరు జంక్ ఫుడ్ ఎక్కువగా తినకుండా ఉంటారు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు.

యాపిల్.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లతో పాటు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియను ప్రోత్సహిస్తాయి. తద్వారా త్వరగా బరువు తగ్గుతారు. యాపిల్స్‌లో బరువు తగ్గడానికి సహాయపడే.. కెరోటినాయిడ్స్, డైటరీ ఫైబర్, పాలీఫెనాల్స్ ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. యాపిల్‌లోని పాలీఫెనాల్స్ బరువు తగ్గించడానికి సహాయపడతాయని అనేక అధ్యయనాలు పేర్కొన్నాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. రోజుకొక యాపిల్ కచ్చితంగా తినేలా చూసుకోండి.



# క్యాన్సర్ పేషెంట్స్ పుట్టగొడుగులు ఎందుకు తినాలో తెలుసా..?

పుట్టగొడుగులు..
వీటిని వెజిటేరియన్స్ నాన్‌వెజ్ అని అంటారు. వెజిటేరియన్స్‌కు ప్రొటీన్ అందించే సూపర్ ఫుడ్. మష్రూమ్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్-బి1, బి2, బి9, బి12, విటమిన్-సి, విటమిన్-డి2 ఉంటాయి. పుట్ట గొడుగుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడతాయి. క్యాన్సర్ నుంచి రక్షణ పొందడానికి, క్యాన్సర్ ట్రీట్మెంట్ తీసుకునే వ్యక్తులు.. వారి డైట్‌లో పుట్టగొడుగులు చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు. క్యాన్సర్ పేషెంట్స్ వారి ఆహారంలో పుట్టగొడుగులు ఎందుకు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?



పిల్లలకి వారి హద్దులు గురించి ఇలా చెప్పండి దాని ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాల కారణంగా.. దాని ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాల కారణంగా.. పుట్టగొడుగులను క్యాన్సర్ పేషెంట్స్‌కు సిఫార్సు చేయడానికి గల మొదటి కారణం దాని ఇమ్యునోమోడ్యులేటరీ ప్రభావాలు. పుట్టగొడుగులలో బీటా-గ్లూకాన్స్ ఉంటాయి. ఇది రోగనిరోధక వ్యవస్థ ప్రతిస్పందనను మెరుగుపరచే.. పాలిసాకరైడ్. రోగనిరోధక వ్యవస్థను బలహీనపరిచే కీమోథెరపీ లేదా రేడియేషన్ వంటి చికిత్సలు చేయించుకుంటున్న క్యాన్సర్ రోగులకు, వారి ఆహారంలో పుట్టగొడుగులను చేర్చుకోవడం వారి శరీరం రక్షణ విధానాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది, వ్యాధి కూడా పెరిగే ప్రమాదం ఉంది. పుట్టగొడుగలలోని రీషి, మైటేక్ వంటి రకాలకు సమ్మేళనాల్లో శోథ నిరోధక లక్షణాలు ఉంటాయి. మష్రూమ్స్‌లో ట్రైటర్పెనాయిడ్స్, పాలీశాకరైడ్స్ వంటి బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి, ఇవి శరీరంలో మంటను తగ్గించడానికి తోడ్పడతాయి. పుట్టగొడుగులు క్యాన్సర్ పెరుగుదలకు ప్రతికూల వాతావరణాన్ని సృష్టించగలవు.

యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.. పుట్టగొడుగులలో సెలీనియం, విటమిన్ సి, వివిధ పాలీఫెనాల్స్‌తో సహా యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను దెబ్బతీసే, క్యాన్సర్ అభివృద్ధికి దోహదపడే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందించడం ద్వారా, పుట్టగొడుగులు క్యాన్సర్ చికిత్సలు, ఇతర కారకాల వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి నుంచి ఆరోగ్యకరమైన కణాలను రక్షించడానికి సహాయపడతాయి. వీటిల్లో ఎర్గోథియోనీన్ అనే యాంటీఆక్సిడెంట్ దండిగా ఉంటుంది. ఇది క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుంది.



# జుట్టు రాలడం తగ్గి పెరుగుతుంది..







జుట్టు రాలకుండా ఉండేందుకు బయోటిన్ అనేది చాలా ముఖ్యం. దీని వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. మరి ఈ పౌడర్‌ని ఇంట్లోనే ఎలా తయారుచేయాలో తెలుసుకుందాం.

ఈ పౌడర్‌ని నీటిలో కలిపి తాగితే జుట్టు రాలడం తగ్గి పొడుగ్గా పెరుగుతుంది.. జుట్టు రాలే సమస్య అందరినీ వేధిస్తోంది. కానీ, కారణాలు అందరికీ వేర్వేరు కారణాలు ఉంటాయి. కొందరికీ నీటి కారణంగా జుట్టు రాలితే, మరికొం దరికి చుండ్రు వల్ల జుట్టు రాలుతుంది. ప్రతి ఒక్కరూ ఈ సమస్యకి కొన్ని రకాల ఇంటి చిట్కాలు ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

జుట్టు రాలడం తగ్గించే విటమిన్స్.. జుట్టు రాలడాన్ని తగ్గించేందుకు జుట్టుని ఒత్తుగా మార్చేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. విటమిన్ బి 7, కొన్నిసార్లు విటమిన్ బయోటిన్ హెల్ప్ అవుతాయి. ఇవి జుట్టుని బలపరిచే జుట్టు రాలడాన్ని తగ్గించే సప్లిమెంట్ బయోటిన్ కొత్త కణాల నిర్మాణం రేటుని పెంచుతుంది. జుట్టు పల్చబడడాన్ని తగ్గిస్తుంది. సహజంగా జుట్టు కుదుళ్ళని పెంచుతుంది. బయోటిన్ లోపం.. బయోటిన్ లోపం అసాధారణం అయినప్పటికీ దీని వల్ల జుట్టు రాలడం, ఇతర లక్షణాలు కూడా ఉంటాయి. పోషకాహార లోపం కూడా ఉంటుంది. ఈ సమస్యని దూరం చేసేందుకు బయోటిన్ పౌడర్ హెల్ప్ చేస్తుంది. ఏయే పదార్థాలు.. కాయధాన్యాలు, సోయా బీన్స్, ఇతర చిక్కుళ్ళు బయోటిన్‌ని అందిస్తాయి. ఓట్స్, బార్లీ, హోల్ వీట్ వంటి తృణధాన్యాలు బయోటిన్‌కి మచి మూలం. బాదం, వేరుశనగలు, పొద్దుతిరుగు గింజలు, వాల్‌నట్స్‌లో బయోటిన్ ఎక్కువగా దొరుకుతుంది. సాల్మాన్, ట్యూనాతో సహా కొన్ని రకాల చేపల్లో బయోటిన్ ఉంటుంది. దీనిని మీరు పొడి రూపంలో కూడా తీసుకోవచ్చు. తయారీ విధానం.. ముందుగా బాదం, పల్లీలు, పొద్దుతిరుగుడు గింజలు, వాల్‌నట్స్‌ని గ్రైండర్‌లో మెత్తగా గ్రైండ్ చేయండి.గ్రైండర్‌లో ఓట్స్, బార్లీ వేసి గ్రైండ్ చేయాలి.ఇప్పుడు శనగపప్పు వేసి గ్రైండ్ చేయాలి. చివరిగా ఫ్లాక్స్ సీడ్స్, చియా విత్తనాలు వేసి గ్రైండ్ చేయాలి.

శుభ్రమైన గిన్నె తీసుకుని అన్నింటిని పొడిలా చేయాలి. దీనిని ఓ గాజు బాటిల్‌లో వేసి స్టోర్ చేయాలి. ఈ పౌడర్‌ని మీరు స్మూతీ, పాలలో వేసి తాగొచ్చు. ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ టేబుల్ స్పూన్ బయోటిన్ పౌడర్ వేసి రోజు ఉదయాన్నే తాగండి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గి ఒత్తుగా పెరుగుతుంది.

# వీటిని ఎక్కువగా తింటే షుగర్, బీపీలొస్తాయి..

**పిజ్జా చాలా మందికి ఇష్టం. ఇది చూడగానే నోరూరుతుంది. కానీ, ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఎందుకుంటే, ఇది ప్రాసెస్డ్ పిండితో తయారవ్వడం వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా ఇందులో శాచ్యురేటెడ్ ఫ్యాట్, కేలరీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, కొలెస్ట్రాల్ పెరిగి చిన్న వయసులోనే హైబీపి, గుండె సమస్యలు వస్తాయి.**







మనం ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారం మంచిదా కాదా అని ముందుగా తెలుసుకోవాలి. మనం తీసుకునే ఫుడ్స్‌పైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే పోషకాలు పుష్కలంగా ఉంటాలి. ఇవి ఆరోగ్యాన్ని కాపాడతాయి.

జంక్ ఫుడ్ తింటే.. చాలా మంది చలికాలంలో వేడివేడిగా ఉండే ఫ్రెంచ్ ఫ్రైస్, పిజ్జా, బర్గర్స్, నూనెలో వేయించిన ఆహారాలు ఫుడ్స్ తీసుకునేందుకు ఇష్టపడతారు. ఇవి మన శరీరంలో నెమ్మదిగా జీర్ణమవుతాయి. కాబట్టి, అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలోని కేలరీలు, ట్రాన్స్‌ఫ్యాట్స్ కారణంగా కొలెస్ట్రాల్ పెరిగి గుండెసమస్యలు వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా, షుగర్ రాకుండా ఉంటుంది.

స్వీట్స్.. కొందరు చలికాలంలో స్వీట్స్ తినడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా పాలతో తయారైన కేక్స్, పిండి వంటలు, స్వీట్స్ ఎక్కువగా చక్కెర, ప్రాసెస్డ్ ఫుడ్స్ వాడతారు. దీని వల్ల రక్తంలో ట్రైగ్లిజరైడ్స్ పెరుగుతాయి. దీని వల్ల బీపి, షుగర్, గుండె సమస్యలు, ఇతర సమస్యలొచ్చే అవకాశం ఉంది.

పిజ్జా చాలా మందికి ఇష్టం. ఇది చూడగానే నోరూరుతుంది. కానీ, ఇది ఆరోగ్యానికి మంచిది



కాదు. ఎందుకుంటే, ఇది ప్రాసెస్డ్ పిండితో తయారవ్వడం వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా ఇందులో శాచ్యురేటెడ్ ఫ్యాట్, కేలరీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, కొలెస్ట్రాల్ పెరిగి చిన్న వయసులోనే హైబీపి, గుండె సమస్యలు వస్తాయి.

ప్రాసెస్డ్ ఫుడ్స్..
ప్రాసెస్డ్ ఫుడ్స్‌లో ఎక్కువగా కొవ్వు ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో వీటిని ఎక్కువగా తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి హైబీపి, గుండె సమస్యలు చిన్న వయసులోనే వస్తాయి.

ఉప్పు.. ఉప్పు ఆరోగ్యానికి మంచిది కాదు. కానీ, ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో ఎక్కువగా ఉప్పు ఉంటుంది. ఉంది. దీనిని తీసుకుంటే బీపి పెరగడమే కాకుండా గుండె సమస్యలొస్తాయి. అందుకే, ఉప్పు ఎక్కువగా తీసుకోవద్దు.

# వెయిట్ లాస్ జర్నీలో తప్పులు చేస్తే..





అధిక బరువు.. ఈ రోజుల్లో చాలామంది ఎదుర్కొనే సమస్య. ఆరోగ్యాన్ని రక్షించుకోవడాని, అందంగా.. నాజూగ్గా కనిపించాలని, ఫిట్‌గా ఉండాలనే ఉద్దేశంతో చాలా మంది బరువు తగ్గడానికి ప్రయత్నం చేస్తుంటారు. కొందరైతే.. వెంటనే బరువు తగ్గిపోవాలని రకరకాల డైటింగ్‌లు చేస్తూ ఉంటారు. చాలీచాలని ఆహారం తింటారు. ఇలా చేస్తే.. బరువు తగ్గడం మాటపక్కన పెడితే కష్టాలు కోరి తెచ్చుకుంటారు. బరువు తగ్గాలనుకునేవారు.. ఎలాంటి తప్పులు చేయకూడదో ఈ స్టోరీలో చూద్దాం. నోటికి రుచిగా అనిపించినప్పుడు మనకు తెలియకుండానే కాస్తా ఎక్కువ తినేస్తాం. అందుకని బరువు తగ్గాలనుకునే వారు ఉప్పు, కారం వీలైనంత తక్కువగా ఉండేలా జాగ్రత్తపడతారు. అంతేకాకుండా స్పైసీ ఫుడ్స్‌కి దూరంగా ఉంటారు. బరువు తగ్గాలనుకునేవారు మరీ అంత కష్టమైన రూల్స్ పాటించనవసరం లేదు. మీకు నచ్చిన ఆహారాన్ని, సమతుల్య ఆహారాన్ని తినండి. కానీ తిన్న తర్వాతా ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉండాలని మర్చిపోకండి. అంతేకాదు, నచ్చిన ఫుడ్ అని అతిగా తినొద్దు. రాత్రిపూట తినరు.. చాలామంది బరువు తగ్గేవారు.. రాత్రి డిన్నర్‌ను స్కిప్ చేస్తూ ఉంటారు, లేకపోతే చాలీచాలక తింటూ ఉంటారు. దీంతో ఓవైపు ఆకలితో కడుపు మండిపోతున్నా.. సగంతోనే ముగిస్తారు. అయితే ఇది మంచి పని కాదని నిపుణులు అంటున్నారు. రాత్రిపూట సరిపడినంత తిండి తినడం చాలా అవసరం. మరుసటి రోజు పని చేయడానికి కావాల్సిన శక్తి దీని ద్వారానే లభిస్తుంది. అయితే మనం తినే ఆహారంలో శరీరానికి అవసరమైన పిండిపదార్థాలతోపాటు ప్రోటీన్లు, విటమిన్లు ఉండేలా చూసుకోవాలి.

క్యాలరీలు కౌంట్ చేయవద్దు.. చాలామంది బరువు తగ్గాలనుకునేవారు.. ఎన్ని కేలరీలు తినేస్తున్నామో అంటూ చాలా మంది కంగారు పడుతుంటారు. ఎన్ని కేలరీలు తీసుకుంటున్నామో లెక్కలేసుకొని, క్రమంగా వాటిని తగ్గించేస్తుంటారు. అది మంచి పద్ధతి కాదని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మన శరీరం శక్తిని కోల్పోయి. జీవక్రియ రేటు మందగిస్తుంది.

సరిపడానిద్రలేకపోతే.. చాలామదంది రాత్రిపూట ఫోన్ చూస్తూ నిద్రను నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. రాత్రి ఎప్పటికో నిద్రపోతారు. దీంతో శరీరంలో హార్మోన్ల స్థాయి అదుపు తప్పుతుంది. ఫలితంగా అధికబరువుకు అవకాశాలు చాలా ఎక్కువ. దీన్ని దృష్టిలో ఉంచుకుని.. రోజుకు 7 నుంచి 8 గంటల పాటు ప్రశాంతంగా నిద్రపోవాలని గుర్తుంచుకోండి. అంతేకాదు.. కొందరు రాత్రిపూట తిన్నతర్వాత.. నిద్రపోతూ ఉంటారు. దీనివల్ల కూడా బరువుపెరిగే అవకాశముంది.

VC NEWS వేగుచుక్క
TELUGU DAILY NEWS
గురువారం 16 మే 2024




# ఫ్రీజింగ్ ఎగ్స్‌పై తప్పుడు వార్తలు

అసమనం వ్యక్తం చేసిన నటి మెహరీన్ తన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని నటి మెహరీన్ పిర్జాదా మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా వారు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కోరారు. ఇటీవల ఆమె 'ఎగ్ ఫ్రీజింగ్' గురించి వివరిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. దానిపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు రాశాయి. తాజాగా ఈ విషయంపై స్పందించిన మెహరీన్.. అసహనం వ్యక్తం చేశారు. 'కొన్ని మీడియా సంస్థల్లో పనిచేసే వారు వారి వృత్తిని గౌరవించాల్సిన అవసరం ఉంది. అర్థం చేసుకుని వార్తలను ప్రచురించండి. తప్పుడు సమాచారాన్ని ప్రజలకు అందించడం అనైతికమే కాదు.. చట్ట విరుద్ధం. ఇటీవల నేను పెట్టిన 'ఫ్రీజింగ్ ఎగ్స్' పోస్ట్‌పై కొందరు రకరకాల వార్తలురాశారు. నేను ధైర్యం చేసి ఈ విషయం గురించి మాట్లాడాను. ఫ్రీజింగ్ ఎగ్స్ కోసం అమ్మాయిలు గర్భవతులు కావాల్సిన అవసరం లేదు. బాధ్యతయుతమైన సెలబ్రిటీగా కొందరికి దీని గురించి అవగాహన కల్పించడం కోసం పోస్ట్ పెట్టాను. పిల్లలు అప్పుడే వద్దని భావించే తల్లి దండ్రులకు ఎగ్ ఫ్రీజింగ్ పద్ధతి ఉపయోగపడుతుంది. దీని గురించి తెలియకుండా మీ స్వార్ధం కోసం తప్పుడు కథనాలు రాశారు. నేను ప్రెగ్నెంట్ అని ప్రచారం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి వార్తలకు ఫుల్‌స్టాప్ పెట్టకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. నాపై పెట్టిన పోస్ట్‌లను తొలగించండి. బహిరంగ క్షమాపణలు చెప్పండి' అని మెహరీన్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. నెటిజన్లు ఆమెకు సపోర్ట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

# డబుల్ ఇస్మార్ట్ టీజర్ విడుదల



రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో 2019లో 'ఇస్మార్ట్ శంకర్' సినిమా పెద్ద విజయం సాధించింది. అటు రామ్ కీ, ఇటు పూరి జగన్ కి ఆ సినిమా ఒక పెద్ద బ్రేక్ ఇవ్వటమే కాకుండా, ఎన్నాళ్ళ నుండో విజయం కోసం ఎదురు చూస్తున్న పూరి జగన్ ఆ సినిమాతో మళ్ళీ ఫార్మ్ లోకి వచ్చారు. ఆ సినిమాలో రామ్ తెలంగాణ యాస మాట్లాడి ఒక మాస్ పాత్రలో ప్రేక్షకులని ఎంతగానే ఆకట్టుకున్నారు. పూరి జగన్ ఆ సినిమాలో రామ్ కి ఎంత హైప్ ఇవ్వాలో అంత ఇచ్చి, రామ్ కెరీర్ లో 'ఇస్మార్ట్ శంకర్' ఒక మరపురాని చిత్రంగా మలిచారు. మళ్ళీ ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఇప్పుడు ఆ సినిమాకి సీక్వెల్ గా 'డబుల్ ఇస్మార్ట్' అని సినిమా చేస్తున్నారు. ఈ సినిమా ఇప్పుడు చిత్రీకరణ దశలో వుంది, రామ్ పోతినేని పుట్టినరోజు సందర్భంగా ఆ సినిమా నుండి ఒక టీజర్ ను విడుదల చేశారు. రామ్ కి ఈ 'డబుల్ ఇస్మార్ట్' మళ్ళీ ఒక మంచి బ్రేక్ ఇస్తుందని అనుకుంటున్నారు. ఎందుకంటే 'ఇస్మార్ట్ శంకర్' తరువాత రామ్ సినిమాలు అంతగా బాక్స్ ఆఫీస్ దగ్గర నడవలేదు. ఇప్పుడు ఈ 'డబుల్ ఇస్మార్ట్' పైనే ఆశలు పెట్టుకున్నారు. ఇంకో పక్క దర్శకుడు పూరి జగన్నాథ్ కూడా ఈ సినిమాతో మళ్ళీ విజయం సాధించాలని చూస్తున్నారు. అందుకనే ఈ సినిమాపై దృష్టి పెట్టి ఎలా అయినా మళ్ళీ ఫార్మ్ లోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు ఈ సినిమానుండి విడుదలైన టీజర్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్ అవుతోంది. ఒక్క తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ టీజర్ విడుదలైంది. బాలీవుడ్ కి చెందిన సంజయ్ దత్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తుండగా, కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది.

# మమ్ముట్టి సినిమాలో నయనతార



అద్భుతమైన నటన.. ఆకర్షించే అందంతో సినీప్రియుల్ని మెప్పిస్తుంది అందాల తార నయనతార. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈమె.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తుంది. మలయాళ అగ్రకథానాయకుడు మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఓ చిత్రంలో నయనతార కథానాయికగా ఎంపికైనట్లు సమాచారం. 'ప్రముఖ దర్శకుడు గౌతమ్ మేనన్.. మమ్ముట్టితో కలిసి ఓ చిత్రాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో ఆయనతో జోడీ కట్టడానికి నయన్‌తో చర్చలు జరుపుతోంది చిత్రబృందం. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా ప్రకటించనున్నార'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. మమ్ముట్టి, నయన్ కాంబినేషన్‌లో వచ్చిన 'పుతియా నియమమ్' మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరి కలయికలో రాబోతున్న ఈ సినిమా ప్రేక్షకులను ఎలా మెప్పించనుందో చూడాలి. ప్రస్తుతం 'డియర్ స్టూడెంట్స్' చిత్రీకరణలో ఉంది నయన్




# తారక్ పుట్టిన రోజు కానుక

## 20న దేవర ఫస్ట్ సింగిల్ లాంచ్



టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్టులలో 'దేవర'ఒకటి. స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే మే 20న తారక్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లాంఛ్ చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్ ఇచ్చింది టీ సిరీస్ సౌత్.
ఎన్టీఆర్ పుట్టిన రోజున దేవర సినిమా నుంచి మొదటి పాట వస్తుందని అభిమానులు అంతా ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. అయితే హోప్స్‌కి మరింత మసాలా యాడ్ చేస్తూ.. తాజాగా సాలిడ్ పోస్ట్ పెట్టింది టీ సిరీస్ సౌత్. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను త్వరలోనే అనౌన్స్ చేయనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా వస్తున్న అంటూ దేవర డైలాగ్‌ను పోస్ట్ చేసింది. దీంతో తారక్ బర్త్ డే రోజు ఫస్ట్ సింగిల్ రానున్నట్లు తెలుస్తుంది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ ÷న్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె నిర్మిస్తున్నారు.



# ఎన్టీఆర్ కోసమే అది చేశా.. సత్యభామ స్పెషల్ ఎందుకంటే..?

సౌత్ స్టార్ హీరోయిన్స్ లో ఒకరైన కాజల్ అగర్వాల్ తెలుగులో ఉన్న స్టార్స్ అందరితో కలిసి నటించారు. లక్ష్మి కళ్యాణం సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కాజల్ ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు. అయితే ఆఫ్టర్ మ్యారేజ్ తన పంథా మార్చాలని అనుకున్న అమ్మడు ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యింది. ఈ క్రమంలో సత్యభామ అంటూ ఒక క్రేజీ అటెంప్ట్ చేసింది. శశి కిరణ్ తిక్క స్క్రీన్ ప్లే అందిస్తున్న ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా తన కెరీర్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది కాజల్.కాజల్ కు తన పేరు ఆమె తాతయ్య పెట్టారట.. ముంబై లో పుట్టి పెరిగిన తను తెలుగు నేర్చుకోవడానికి చాలా కష్టపడ్డానని చెబుతుంది. అయితే ఇప్పుడు తనకు తెలుగు సెకండ్ లాంగ్వేజ్ అయ్యిందని అంటుంది కాజల్. మొదటి సినిమా హిందీలో చేసినా సరే తొలి సినిమా రిలీజైంది మాత్రం తెలుగులోనే అని చెప్పింది కాజల్. లక్ష్మి కళ్యాణం సినిమాతో తన ఫస్ట్ సినిమా రిలీజైందని చెప్పుకొచ్చింది.లక్ష్మి కళ్యాణం ఆఫర్ గురించి వివరిస్తూ.. డైరెక్టర్ తేజ నా ఫోటోలు చూసి ఆడిషన్స్ కు పిలిచారు. ఆయన ఒకసారి ఏడవండి అని అంటే తన లైఫ్ లో అప్పటివరకు ఏడవని తాను ఎన్నిసార్లు ప్రయత్నించినా ఏడుపు రాలేదని.. అయితే ఆ టైం లో నాన్న సాయంతో ఏదో చెప్పడం వల్ల ఏడుపు వచ్చింది. అలా కన్నీళ్లతో డైలాగ్ చెప్పానని అన్నారు కాజల్. తేజ హీరోయిన్స్ మీద సీరియస్ అవుతాడన్న టాక్ ఉంది. ఐతే తన మీద మాత్రం అంతగా సీరియస్ కాలేదని చెప్పుకొచ్చారు కాజల్. సెట్ లో తన మీద అరిస్తే తాను కూడా అరిచేదాన్ని కొద్దిసేపు మాట్లాడకుండా ఉండి మళ్లీ తర్వాత అంతా సెట్ అయ్యేదని అన్నారు. తేజ డైరెక్షన్ లో లక్ష్మి కళ్యాణం, నేనే రాజు నేనే మంత్రి, సీత మూడు సినిమాల్లో నటించానని చెప్పారు కాజల్.ఇక తను నటించిన సత్యభామ గురించి చెప్పిన కాజల్.

# నాని సరిపోదా శనివారం మూవీ




వారంలో ఒక్క రోజు మాత్రమే తనలోని కోపాన్ని చూపించే సూర్య అనే యువకుడిగా తెరపై సందడి చేయనున్నాడు... నాని. కోపానికి ఆ ఒక్క రోజే ఎందుకో తెలియాలంటే మాత్రం 'సరిపోదా శనివారం' చూడాల్సిందే. నాని కథానాయకుడిగా... వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ప్రియాంక మోహన్ కథానాయిక. డి.వి.వి.దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పతాక సన్నివేశాల్ని హైదరాబాద్‌లో తెరకెక్కిస్తున్నారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన భారీ సెట్‌లో... నాని, ఇతర తారాగణంపై పోరాట ఘట్టాల్ని చిత్రీకరిస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. 'నాని మునుపెన్నడూ చేయని సూర్య అనే ఓ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్నారు.